క్లుప్తంగా

ఘనంగా మహా పడిపూజ



పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దంపతులు

నారాయణఖేడ్: తహసీల్ గ్రౌండ్‌లో గురువారం రాత్రి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి, జయశ్రీరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రోషన్‌రెడ్డి, శివదీక్షాదారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులను ఆయన సన్మానించారు.

ఝరాసంగం(జహీరాబాద్): శివదీక్షాపరులు నిర్వహించిన మహాపడి పూజా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేతకి సంగమేశ్వర ఆలయంలో కేతకి ఆలయ పాలక మండలి సభ్యుడు ఎం పీ.నాగన్న, ఆలయ మాజీ చైర్మెన్ బస్వరాజ్‌పాటిల్ (శివదీక్షాపరుల) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. పూజా అనంతరం శివస్వాములు ఆటపాటలతో భజనలు చేస్తూ, నృత్యాలు చేశారు.

కార్పొరేటర్‌కు సన్మానం



మెట్టు కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న ముస్లిం మత పెద్దలు

పటాన్‌చెరు టౌన్: బండ్లగూడ నేతాజీ నగర్ మసీద్ వద్ద డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు చేయించినందుకు మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు శుక్రవారం కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్‌ను గజమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మసీద్‌లోకి మురుగు చేరి ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ అభివృద్ధి పనులు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, సత్యనారయణ, మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ



ప్యాడ్లు అందజేస్తున్న సేవాసమితి నాయకులు

నారాయణఖేడ్: ర్యాకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సత్యసాయి సేవాసమితి కన్వీనర్ వెంకటేశంచారి పరీక్షాప్యాడ్లు, ఇతర విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవడానికి ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు ప్యాడ్లు, మెటీరియల్స్ ఉపయోగపడుతాయని తాము వారికి అందజేస్తున్నామన్నారు. ఈ పాఠశాలలో రాత్రి చదువులు, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తుండడం విద్యార్థుల అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, సేవాసమితి సభ్యురాలు దివ్య, ఉపాధ్యాయులు నర్సింహులు, హన్మాండ్లు, దత్తు, లక్ష్మణ్, భూమయ్య పాల్గొన్నారు.

కాలుష్య కారక ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి టౌన్ : కులబ్‌గూర్, పసల్వాది గ్రామాల పరిధిలో ఉన్న గణపతి షుగర్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని నివారించాలని గ్రామస్తులు, కులబ్‌గూర్ వార్డు సభ్యులు పి.కృష్ణ ఉన్నతాధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ నుంచి ప్రతి రోజు దట్టమైన నల్లటి బూడిద బయటకు వస్తుందని దీంతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. ఈ బూడిద ఇండ్ల పరిసరాలు, చెరువులు, కాలువల్లో చేరడంతో పశువులు, గ్రామస్తులు తాగేనీరు, గాలి కాలుష్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అనుమతి లేకుండా కల్లు దుకాణాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో అనుమతి లేకుండా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నారని నూతన గౌడ సంఘం మండల అధ్యక్షుడు వల్దాస్ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో 6టీ ఎఫ్‌టీటీ లైసెన్స్‌ల దుకాణాలు ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా 15 కల్లు దుకాణాలు నడుపుతున్నారని అన్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. రహదారి పక్కన కల్లు విక్రయిస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎక్సైజ్ సీఐ పద్మను వివరణగా కోరగా.. గతంలో ఒకరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

పేదలందరికీ ‘డబుల్‌బెడ్రూం’ ఇవ్వాలి

జహీరాబాద్: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం కోసంర రూ.3లక్షలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్య పోరాట కమిటీ, ఐద్వా, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ, అవాజ్ సంఘాల నాయకులు శాంతమ్మ, బక్కన్న, యాదుల్, సలీం, లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఇండ్లు ఉన్న వారికే కేటాయించడం ఏమిటని సీఐటీయు జిల్లా నాయకులు వి. ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్న నిర్వహించారు. అనంతరం ఉపతహసీల్దార్ విష్ణుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సోఫిదాస్, నర్సింహులు, ఎండి ఖయ్యుం, అశోక్, మల్లేశం, మహేశ్, ఆనంద్, భూషణం, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: పట్టణంలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీరంగూడ, కొల్లూరు, పోచారం, ఘనపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమలో నర్సింగ్ రావు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్రూం ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రావు, భాస్కర్‌రెడ్డి, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): ఇంటి స్థలం ఉన్న వారికీ ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ అందోల్ మండల కార్యదర్శి డి. విద్యాసాగర్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాణయ్య, మల్లమ్మ, నిర్మల ఎల్లవ్వ, రాములు దుర్గయ్య, పాష, లలిత కిష్టమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది లింగంకు ప్రజా సంఘాల ఐక్య వేదిక వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, మల్లేశం, నాగేశ్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): అరులైన పేదలందరికీ ఇండ్లతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకూ పోరాడు తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చుక్కా రాములు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జయరాజు, మల్లేశం, మాణిక్యం, సాయిలు, యాదగిరి, ముత్యాలు, ఖయ్యూం, పెంటయ్య, యాదయ్య, లక్ష్మీనారాయణ, షబ్బీర్, మరియమ్మ, లక్ష్మీ, శ్రీనివాస్, ఎల్లమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు



జహీరాబాద్: తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న మహిళలు



జోగిపేట(అందోల్): డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు



సదాశివపేట(సంగారెడ్డి): ఉప తహసీల్దార్ విష్ణుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



పటాన్‌చెరు: జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహిస్తున్న దృశ్యం



జిన్నారం(పటాన్‌చెరు): వినతి పత్రం అందిస్తున్న రాజయ్య



కొండాపూర్(సంగారెడ్డి): మాట్లాడుతున్న చుక్కా రాములు

ఘనంగా కొనసాగుతున్న బీరప్ప కల్యాణం



గంగకు బోనం సమర్పిస్తున్న దృశ్యం

వట్‌పల్లి(అందోల్): భూత్కూర్‌లో బీరప్ప కల్యాణం కొన సాగుతున్నాయి. శుక్రవారం భక్తులు గంగకు బోనాలు సమర్పించారు. శనివారం గ్రామ బోనాలు, అన్నదానం నిర్వహిస్తారని ఆలయకమిటీ పేర్కొన్నారు. ఆదివారం బీరప్ప కల్యాణం, సోమవారం నాగవెల్లి కథ, మంగళవారం పాలు పొంగిస్తారని చెప్పారు. బుధవారం ఎల్లమ్మ కథ, గ్యారడి చేయుట వంటివి నిర్వహించను న్నారని పేర్కొన్నారు.

మల్లన్న జాతరలో ఎమ్మెల్యే

పటాన్‌చెరు: సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతరలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు

పెంచిన ఆస్తి పన్ను తగ్గించాలి

బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): పెంచిన ఆస్తి పన్ను వెంటనే తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో పెంచిన ఆస్తి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆయన సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాదికి సంబంధించిన పన్నులను అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. దీంతో నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడి మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, నాగరాజు, వెంకటేశ్, శ్రీరాం, తివారి తదితరులు పాల్గొన్నారు.



ఆస్తి పన్ను తగ్గించాలని సంతకాల సేకరణ నిర్వహిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

ఆర్టీసీలో డ్రైవర్లకు శిక్షణ

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ఉపేందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు అంటే భద్రతకు మారుపేరని, బస్ డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. అంతేకాకుండా టెక్నాలజీని ఉపయోగించుకొని వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. అనంతరం సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు బాధ్యతగా నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు.

నారాయణఖేడ్: డ్రైవర్లు డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య సూచించారు. డిపోలో అద్దెబస్సుల డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని సూచించారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ శ్రీధర్ రెడ్డి

విరాళం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం రూ.1.51లక్షల విరాళం నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



విరాళం అందిస్తున్న కాటా శ్రీనివాస్‌గౌడ్

దత్తగిరి గురు పీఠాధిపతిగా సిద్ధేశ్వర స్వామి

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమ గురు పీఠాధిపతిగా డాక్టర్ సిద్ధేశ్వర స్వామి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి ఆధ్వర్యంలో గురు పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు. దత్తగిరి మహారాజ్ శతజయంతి మహోత్సవాల్లో భాగంగా 5న పలు జగద్గురుల సమక్షంలో పట్టాభిషేకం నిర్వహిస్తారని తెలిపారు.



గురుపట్టాభిషేకం స్వీకరించనున్న సిద్ధేశ్వర స్వామి

కంటి వెలుగుతో పేదలకు మేలు



కంటి అద్దాలు తొడిగిస్తున్న ఆత్మ చైర్మన్ రాంసింగ్, తదితరులు

కల్హేర్(నారాయణఖేడ్): కంటి వెలుగుతో పేదలకు మేలు జరుగుతుందని ఆత్మ చైర్మన్ రాంసింగ్, కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం సోమ్యానాయక్ తండాలో కంటి వెలుగు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంగ్రామ్, కోఆప్షన్ సభ్యులు ఎంఏ ఘని, సర్పంచ్ సితికిబాయి, ఎంపీటీసీ సంగప్ప, ఉపసర్పంచ్ జగ్గురాం, నాయకులు గణపతి నాయక్, లచ్చునాయక్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం



సాయం అందిస్తున సర్పంచ్ శివరాజ్

జిన్నారం(పటాన్‌చెరు): కొడకంచి గ్రామానికి చెందిన మహేందర్ విధులు నిర్వహిస్తుండగా చేతి వేళ్లు మిషన్‌లో పడి కట్ అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోదరుడు బీఆర్ఎస్ నేత మధూసూదన్‌రెడ్డి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. దీన్ని సర్పంచ్ శివరాజ్ బాధితునికి అందించారు.

పార్కు నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కమిషనర్

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆయా కాలనీల్లో నిర్మిస్తున్న పార్కు నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ అధికారులు పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పార్కు పనులను పరిశీలించారు.

జాతరతో ఆధ్యాత్మిక వాతావరణం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: జాతరతో ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతరలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్ యాదవ్, రాములు, పట్నం రాజు, వార్డు సభ్యులు శ్రీనివాస్, బిక్షపతి, కట్కం శివశంకర్, బండల రమేష్, సుధాకర్, నర్సింలు, బాల్ రాజ్, నర్సింగ్ రావు, శ్రీకాంత్, రాము, నాగేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న నీలం మధు ముదిరాజ్, కార్పొరేటర్ పుష్పనగేష్

7న కంప్యూటర్ శిక్షణ రెండో బ్యాచ్

నారాయణఖేడ్: పట్టణంలోని పాత ఐకేపీ కార్యాలయ భవనంలో కంప్యూటర్ కోర్సుకు సంబంధించి రెండోబ్యాచ్ శిక్షణను 7న ప్రారంభించనున్నట్లు శిక్షణా కేంద్రం ఇన్‌చార్జి జైపాల్ తెలిపారు. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లలో శిక్షణ ఇవ్వనున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7036255867పై సంప్రదించాలని సూచించారు.

నేడు వెంకటేశ్వర ఆలయంలో పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): వెంకటాపూర్‌లోని వెంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారికి అభిషేకం, నిత్యపూజలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మెన్ చిల్వేరి వెంకటేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

40 మందికి కోవిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయిం. శుక్రవారం 40 మందికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

మైనార్టీ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

కంది(సంగారెడ్డి): మైనార్టీ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను తెలంగాణ ప్రభుత్వం అందజేస్తోందని రిజినల్ కో ఆర్డినేటర్ నర్సింహ తెలిపారు. శుక్రవారం కంది మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్నవిద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు ప్రజలకువివరించి పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ఏడాదికి లక్షా ఇరవై వేల రూపాయలను ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యను అందజేస్తోందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ శోభరాణి, మైనార్టీ నాయకులు సయ్యద్ అర్షద్, ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎల్ నర్సింహ

పక్కాగా రేషన్ బియ్యం పంపిణీ

అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డిటౌన్: ప్రతి నెలా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందజేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3,81,375 ఆహార భద్రత కార్డులున్నయని చెప్పారు. వీరికి సంబంధిత రేషన్ షాప్ డీలర్ల ద్వారా సరుకులు అందజేస్తున్నామన్నారు. కాగా సివిల్ సప్లయ్ కమిషనర్ ఆదేశాలను సానుసారం ఈ నెల నుంచి రేషన్ షాప్ అలాట్మెంట్ ప్రకారం ఈపాస్ మిషన్ ద్వారా సంబంధిత డీలర్లకు బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. డీలర్లు ఎంఎల్ఎస్ పాయింట్ వద్దకు వచ్చి వారి అలాట్మెంట్ ప్రకారం తూకం చేసుకొని వేలు ముద్ర వేస్తే స్టేజ్ – జీజీ వాహనం ద్వారా బియ్యం పంపిణీ చేస్తారన్నారు. ఈ పద్ధతి ద్వారా ఎటువంటి అవకతవకలకు అవకాశం ఉండదన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బోరి పోగులరాజు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. బూత్‌స్థాయిలో క్రియాశీలంగా ఉంటూ ప్రజలతో కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజవర్గ కన్వీనర్ ఎక్కలదేవి మధు, బీజేపీ కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్‌గౌడ, అశోక్, చంద్రశేఖర్, బీజేపీ మండల నాయకులు దశరథం, నరేందర్‌రెడ్డి, రాజు యాదవ్, బుర్క దాసు, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు సయ్యద్ పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బన్నెల్లి అరుణ

జహీరాబాద్: జహీరాబాద్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దనాసిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బన్నెల్లి అరుణ నియమితులయ్యారు. శుక్రవారం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి గౌడ్ నియామక పత్రం అందజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.గీతారెడ్డి సూచన మేరకు మహిళా కాంగ్రెస్ కమిటీని నియమించారు. జహీరాబాద్ పట్టణ అధ్యక్షురాలిగా మాజీ కౌన్సిలర్ తాహెరాబేగం, మండల అధ్యక్షురాలిగా అల్గోల్ సర్పంచ్ జ్యోతి మోహన్, న్యాల్‌కల్ మండల అధ్యక్షురాలిగా శారద భాస్కర్‌రెడ్డి, కోహీర్ మండల అధ్యక్షురాలిగా ఎంపీపీ అధ్యక్షురాలు మాధవి, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షురాలిగా శకుంతల, మొగుడంపల్లి మండల అధ్యక్షురాలిగా మరోనిబాయిలను నియమించారు. నియమితులైన కమిటీ అధ్యక్షురాలు కాట సుధారాణికి బోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



కాట సుధారాణికి బోకే అందజేస్తున్న మహిళా నేతలు

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో ఆంజనేయస్వామి, శివపంచాయతన దేవతా విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో పూజారులు బాపుశర్మ, రాజశేఖరశర్మ, రవితేజశర్మ పూజలు నిర్వహించగా, ధ్వజస్తంభ ప్రతిష్ఠను వైభవంగా జరిపారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులుగా గ్రామంలో భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ ఒక్కరూ దైవభక్తి పెంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, నాయకులు కిషోర్‌గౌడ్, సర్పంచ్ లింగంగౌడ్, ఉపసర్పంచ్ మాధవి, డైరెక్టర్ మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ అడ్మిషన్లపై ప్రచారం

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట మోడల్ స్కూల్ 6వ తరగతిలో ప్రవేశం గురించి ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రవేశ పరీక్ష ద్వారా 6వ తరగతిలో ఇంగ్లీష్ మీడియంలో చేరవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్, లక్ష్మణమూర్తి, పార్థసారథి తదితరులు ఉన్నారు.